


APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 09- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 356 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?



- బిసి బిల్లుపై ఇరు పార్టీలకు కాంగ్రెస్ సవాల్
- తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీలమధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది. ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యేనని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడు నెలల సమయం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులున్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడమంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో

మిగతా 2వ పేజీలో..

## ఫోన్ ట్యాపింగ్‌లో వేల కోట్ల వల





- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందల కోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సిబిఐ విచారణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

2 లో..

## పుల్లు వర్షాలు!

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- ఈదులవాగులో కొట్టుకుపోతున్న కారును కాపాడిన స్థానికులు
- భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్, ఈవీ నర్సింహారెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం

మిగతా 2వ పేజీలో..



## ఆవరిస్తున్న క్యుములో నింబస్

**భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో 4రోజులు వానలు దంచి కొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి,

మిగతా 2వ పేజీలో..

## ఎస్ఎల్‌బీసీ సొరంగం మళ్ల తవ్వుదాం!

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సులతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయిెచ్చున్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా

మిగతా 2వ పేజీలో..





## ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

- పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ
- ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించినట్లు పీఎంవో ప్రకటన

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు

మిగతా 2వ పేజీలో..




## సారీ చెప్పాలి!

- బండి సంజయ్‌కు కెటిఆర్ హెచ్చరిక
- చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు

2 లో..



## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

- సిఎస్‌ను కోరిన హరీష్ రావు
- వినతిపత్రం సమర్పణ

## అలీబాబా 40 దొంగలు

- కెసిఆర్ కుటుంబానికి ఇది సరిపోతుంది
- అప్పులు చేసి దోచుకోవడంలో అందవేసిన చేయి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులు తెచ్చి అప్పుల్లోనూ కమిషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచిపడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని సుద్దపూసలాగా నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా

మిగతా 2వ పేజీలో..

## సాయంత్రానికల్లా సంపుతం

- మెదక్ ఎంపి రఘునందన్‌కు బెదిరింపులు
- సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్



2 లో..

## 10న బిజెపిలోకి గువ్వల

- ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు
- స్థానిక ఎన్నికల నాటికి మరింత మంది చేరే ఛాన్స్



## కమీషన్ల కోసమే కాళేశ్వరం

- ప్రతీ పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు



**హనుమకొండ- నీలగిరివార్త :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

## ఎంపి రఘునందన్‌కు బెదిరింపులు

**సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్**

**హైదరాబాద్- నీలగిరివార్త :** బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు- పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు.ఆ తర్వాత పలుమార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని దమ్ముంటే కాపాడుకోవాలని దుండగులు హెచ్చరి స్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

## 10న బిజెపిలోకి గువ్వల బాలరాజు

**హైదరాబాద్- నీలగిరివార్త :** బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు బాంబు పేల్చారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు.ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు..మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.

## ఆవరిస్తున్న క్యుములో నింబస్

మొదటిపేజీ తరువాయి..

నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.

## ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

**చమురు కంపెనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీ చెల్లింపు**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు రూ.12 వేలని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంటగ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్‌పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడడం,ప్రభుత్వరంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

**సిఎస్‌ను కోరిన హరీష్ రావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

**బండి సంజయ్‌కు కెటిఆర్ హెచ్చరిక**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ-సులు పంపుతానని హెచ్చరించారు.ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావుకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్ లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు.గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లుట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు.అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.
కేసీఆర్ కుమార్తె,అల్లుడి ఫోన్లుట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు. నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్ రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీపరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువసార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీబీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్‌కు బండి అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయి నప్పటి నుంచి మా ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరిం చారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లా డారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి. అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువమంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు.గతంలో కెటిఆర్, హరీష్‌రావు ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్దంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ ఉన్నంత వరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదన్నారు.

## అలీబాబా 40 దొంగలు

మొదటిపేజీ తరువాయి..

నలభై దొంగలు అనే టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్ రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటు-ందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసే వాడినని తెలిపారు. పంచే గుణం మా అమ్మనాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ. వేల కోట్లు- సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు. రూ. 1000 కోట్లు- కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఎలా పంచాలో కూడా తెలియదని ఆక్షేపించారు. నేను ఎలాంటి వాడినో కేసీఆర్, హరీష్ రావుని అడిగి తెలుసుకోవాలంటూ ప్రభాకర్ రెడ్డికి సూచించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి.. నీవు మగాడవయితే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఫుల్లు వర్షాలు!

మొదటిపేజీ తరువాయి..

కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహి స్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం మల్ల తవ్వుదాం!

మొదటిపేజీ తరువాయి..

మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్‌ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఆదివాసీ సంస్కృతి సంప్రదాయలు హక్కులను రక్షించుకుందాం టీడీపీ డివిజన్ నేత పాండురంగ స్వామి

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని 1994 డిసెంబర్ లో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని సుమారుగా 174 దేశాలు తీర్మానం చేసిందని ఆదివాసుల సంప్రదాయన్ని గౌరవించి ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని డిక్లర్ చేసిందన్నారు. ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామని దానికి అనుగుణంగానే నాటి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వం 275 జీవో ఇచ్చి గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయలు గిరిజనుల భాషను గౌరవించిన గిరిజనులకు ఉద్యోగం ఉపాధి అవకాశలు కల్పించారాని ఘనత తెలుగుదేశం పార్టదేనని అలాగే క్రమేపి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో నెం. 3 ఇచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజనులకు 100% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి గిరిజనుల మనోభావాలను సంప్రదాయలాను రక్షించిది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధు,గ్రామ కమిటీ అధ్యక్షులు చవిటియ గోపాలం పీసా కమిటీ అధ్యక్షులు త్రినాథ్ పీసా కమిటీ ఉప అధ్యక్షులు మురళి,వార్డు మెంబర్ లోలిత్,వి ఆర్ ఏ లోహిదాస్, హార్టికల్చర్ అసిస్టెంట్ వరహాలమ్మా, సచివాలయం సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.



# మహిళలకు కుట్టుమిషన్ లు పంపిణి

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిది

మండలంలోని వనబసింగిలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రమంతట కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ గిరిజన ప్రాంతాల్లో దొరికే అడ్డాకులతో ప్లేట్లు తయారు చేస్తూ జీవనోపాధి ని కల్పిస్తుందనీ,పంచాయతీలో 6 గ్రామాలకు కలిపి 10 కుట్టుమిషన్లు అర్హులైన వారికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏ పి ఎం కళావతి ,టిడిపి పంచాయతీ అధ్యక్షుడు తిరుపతి,పీసా కార్యదర్శి సత్యం,పీసా ఉపాధ్యక్షులు రామచందర్, వార్డు మెంబర్ దాశరధి, మహిళా సంఘాలు అధిక్య సంఖ్యలో పాల్గొన్నారు.



# గుంటసీమ పంచాయతీని మండలంగా ప్రకటించాలి మాజీ ఎంపీటీసీ. దేవ్ గున్

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

గుంటసీమ గ్రామపంచాయతీ నీ మండలం గా ప్రకటించాలని గుంటగన్నెల పంచాయతీ మాజీ ఎంపీటీసీ కిల్లో. దేవ్ గున్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గుంటసీమ పంచాయితీ పరిధిలో ఉన్న రంగేలి సింగ్, దూటంగి, గుంట గన్నెల, కంద్రుం, ఐదు పంచాయతీల గిరిజనులు గుంట సీమ పంచాయతీ కేంద్రాన్ని మండలం గా ప్రకటిస్తే ఆయా పనులు చేసుకునేందుకు వెసులుబాటుగా ఉంటుందని, ఆయా పంచాయతీల గిరిజనులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆయా 5 పంచాయతీల పరిధిలో ఉన్న గిరిజనులకు గుంటసీమను మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.



# అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో అధికార పార్టి నాయకులు రహస్య మంతనాలు

దేవరాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో అదికారపార్టి నాయుకులు రహస్య మంతనాలు జరుపుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న అన్నారు. శుక్రవారం వీలేకర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతూ చింతలపూడి మారిక మద్యం అదాని హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం తలపెడుతున్న తరుణంలో స్తానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఢిల్లీ పర్యటనలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. ఢిల్లిలో అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో మంతనాలు జరుపుతున్నట్లు అర్దం మౌతుందని తెలిపారు. గతనెల.29 న రైవాడ ఆయకట్టు నీళ్ల విడుదల సందర్భంగా జరిగిన సభలో అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని కాని ఇప్పటి వరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదన్నారు. ఇది పూర్తి గారైతులను గిరిజనులన మోసం చేయడ మేనని తెలిపారు. రైవాడ రిజర్వాయరు క్యాచ్ మెంట్ ఎరియాలో అదాని హైడ్రో పవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు ఉసురు తీస్తే ప్రజలు చూస్తు ఊరు కోరని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు,స్థానిక ఎమ్మెల్యే దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. మన్యం జిల్లాలోని గిరిజన శాఖమంత్రి ఉండటంసోంత జిల్లాలో గిరిజన పోరాటాలు వారి మనోభావాలను అర్థం చేసుని పట్టుబట్టి అక్కడ గిరిజనులకు నష్టం కలుగకుండా పవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయించు కోవడం,జరిందన్నారు,ఇక్కడ ప్రజా ప్రతినిధులు స్తానిక ఎమ్మెల్యేలు అదేమాదిరిగా రైతులు గిరిజనులు తరుపున నిలబడాలని కోరారు అలా చేయకుండా ఢిల్లీ లో అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో రహస్యంగా మంతనాలు జరుపుతూ మరో పక్కన అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దుచేస్తున్నట్లు రైతులకు గిరిజనులకు మాయమాటలు చేబుతున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు దీనికి కూటమి నాయకులు తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చరించారు దేవరాపల్లి కోటపాడు చోడవరం మునగపాక యలమంచిలి రాంబిల్లి వరకు వేలాది ఎకారాలకు సాగునీరు అందిస్తు విశాఖ ప్రజల త్రాగు నీటిని అందిస్తున్న రైవాడ ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఎరియాలో,పెదకోట (రేగులపాలెం) వద్ద 1800 మేగవాట్లు చింతలపూడి (మారిక) పంచాయతీ పరిదిలో శారదా నదిపై 900 మెగావాట్లుకు అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు నిర్మాణానికి విద్యుత్ సామార్ధం పెంచు కోవచ్చునని చింతలపూడి మారిక ప్రాంతంలో 800 ఎకారాలు పైబడి భూములు తీసుకోవాలని ఈ ప్రభుత్వమే గత నెల 30వ తేదీన జివో నెంబర్ 51ని విడుదల చేసిందన్నారు దినివలన,భవిష్యత్ లో రైవాడ ఆయకట్టు,రైతులు పరిస్థితి అగమ్య గోచ రంగా మార బోతుందని స్పష్టం చేశారు మరోపక్క చింతలపూడి పెదకోట మారిక,ఆదివాసీలను,ఇతర పేదలను వారి ఆవాసాలనుండి వెళ్ల గొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేయడం దారుణ మన్నారు,దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతి ఘటిస్తున్నారని తెలిపారు, గిరిజనులు పోరాటాలను వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ అమోదం పోంది జివో నెంబరు 51 ను విడుదల చేయం, పుండు మీద కారం చల్లి నట్టుగా ఉందన్నారు వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పీసా), అటవీ హక్కుల చట్టం ఉన్నాయని అన్నారు.ముఖ్యంగా పీసా చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసే కరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ఆదివాసీ తెగ వర్గాల జీవ నోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు భూసేకరణ సమస్యకు మించి,స్థానిక నీటి వనరు.లపై ప్రాజెక్టు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈవనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని,తెలిపారు ప్రాజెక్టులను నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మద్యలో అదాని గ్రూపు ఆఫ సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను



కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయని దీన్ని చింతలపూడి మారిక గ్రామ ప్రజలు సామాజిక ఆర్ధిక సర్వే ను అడ్డుకున్నారని తెలిపారు దీనికి మద్దతు పలక వలసిన ఎమ్మెల్యే ఢిల్లీలో అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో మంతనాలు జరుపుతున్నారని తెలిపారు రైవాడ కెచ్ మేంట్ ఎరియా లో హైడ్రోపవర్ ప్రాజెక్టులు అనుమతులు పై స్థానిక ఎమ్మెల్యే వైఖరిని స్పష్టం చేయాలని అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో రహస్య మంతనాలు మాను కోని రైతులు గిరిజనులు పోరాటానిక మద్దతు పలకాలని అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయాలని బహిరంగంగా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వెంకన్న డిమాండ్ చేసారు,

# వాడ వాడల వరలక్ష్మి వ్రతం పూజలు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

వాడవాడలా వరలక్ష్మి వ్రతం పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హిందూ మహిళలు ఎంతో భక్తి శ్రద్ధతో జరుపుకునే ఈ వ్రత పూజలకు ప్రతి ఒక్కరూ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. వరలక్ష్మి వ్రతం పూజలు చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో శ్రద్ధ చూపడంతో పళ్ళు పువ్వులు, కొబ్బరికాయల ధరలు గణనీయంగా పెంచి విక్రయించారు. అయినప్పటికీ భక్తులు వాటిని కొనుగోలు చేసి వేకువ నుండే స్నానమాచరించి పిండి వంటకాలు తయారు చేసే అమ్మవారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో నీ ప్రతి ఇంట్లో పండగ సందడి నెలకొంది.



# యూరియా కొరత రైతన్న కు ఎరువుల కష్టలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతు సంఘం సభ్యులు కే. వి. కే. రంగారావు అన్నారు. యూరియా అందక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు సరిపడా యూరియా దొరకక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని కొందరు వ్యాపారులు ధరలు ఇష్టానుసారంగా పెంచేసి అమ్ముతుండడంతో రైతులకు భారం తప్పడం లేదు సార్వ వరి చేలో నీరు వేసిన 30 రోజుల్లో ఎరువులు వేయాలని సుమారు 50 రోజులైనా యూరియా కొరతతో కొన్నిచోట్ల మందులు వేయటం కుదరట్లేదు. ఆలస్యం గా వేయడం వలన ప్రయోజనం ఉండదని సార్వ పరిస్థితి ఇలాగే ఉంటే ధాల్వా వరి పంటకు ఇంకా ఎక్కువ యూరియా వినియోగించాల్సి వస్తుందని ఈ పరిస్థితి ఊహించి రైతులు ఆందోళన చెందుతున్నారు.



యురియా బస్తా 270 రూపాయలు ఉండగా వ్యాపారస్తులు 400 నుంచి 500 రూపాయలు వరకు అమ్మడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు వ్యవసాయ శాఖ సమన్వయం లేకపోవడం వలన ఎంత కావాలో ఊహించుకోకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది.సొసైటీలో గంటల తరబడి లైన్లో నిలబడితే మనిషికి రెండు బస్తాలు ఇస్తున్నారు.ఇది ఏ మూలకు సరిపోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతు సంఘ సభ్యులుకే.వి.కే రంగారావు కోరారు.

# ఎమ్మిగనూరు టిడిపి నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి కీలక నాయకుల వలసలు

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (8 ఆగస్టు )

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు మరింతగా పెరుగుతోంది. పట్టణంలోని మాచాని మెమోరియల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ మధుబాబు ,పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి చేనేత మల్లికార్జున గారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ,ప్రజల నమ్మకాన్ని నెరవేర్చే ప్రజా ప్రభుత్వం నడిపిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సమర్థవంతమైన నాయకుల మద్దతు లభించడం హర్షకరం. మధుబాబు , మల్లికార్జున పార్టీలో చేరడం మా శక్తిని మరింతగా పెంచుతుంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్కరి సహకారాన్ని స్వాగతిస్తున్నాం” అని తెలిపారు.మధుబాబు,చేనేత మల్లికార్జున మాట్లాడుతూ నిజమైన ప్రజా సంక్షేమం అంటే ఏమిటో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూపించింది. మేము ఎన్నేళ్లుగా పార్టీలో పని చేసినా, ప్రజల కోసం చేసే సేవకు తగిన గుర్తింపు అక్కడ దక్కలేదు. బుట్టా రేణుక నాయకత్వం లో, అభివృద్ధికి సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తున్న పార్టీకి మేము మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. బుట్టా రేణుక నాయకత్వంలో కలిసి ప్రజల మధ్యకి వెళ్ళి, పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.



# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో రాఖీ పౌర్ణమి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో ముందస్తు రాఖీ సంబరాలు అంబరాన్ని అంటాయి . శుక్రవారం పాఠశాల విద్యార్థినిలు ఒకరికి ఒకరు రాఖీలను కట్టుకున్నారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ మాట్లాడుతూ అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా రక్షణ, రక్షాబంధన్ అని తెలిపారు. అన్నా చెల్లెల రక్తసంబంధం చిరకాలం కొనసాగాలని అనాదిగా వస్తున్నటువంటి గొప్ప సంస్కృతికి ప్రతికగ నిలిచేదే రక్షాబంధన్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం చేరుపల్లి రమ్య ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్‌-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారతచ్చర్యలకు గట్టి మద్దతు లభించింది.

మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ

## తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

మాస్కో,ఆగస్ట్8నీలగిరి వార్త

గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్‌-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్‌-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ- కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్‌-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

## ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

తిరుమల,ఆగస్ట్8నీలగిరి వార్త



శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాధుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం దేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షా ద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

## - నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్8నీలగిరి వార్త

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి-టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు



ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

**పారిశుద్ధ్య కార్మికులు మన దేశ సేవకులు**

**పారిశుద్ధ్య కార్మికులే మన దేశ ప్రజల ఆరోగ్య రక్షకులు**

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఆగస్టు 08

ప్రభుత్వాలు మారుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తమ సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు చాలీచాలని జీతాలతో కార్మికుల కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారింది నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 25వేలు ఇవ్వాలన్నారు రెక్కాడితే గాని డొక్కాడని పేదరికంలో ఉండే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు అధిక వడ్డీకి అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తుంది అప్పుల పాలైన కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయి ప్రతినెల 5వ తేదీ వరకు కార్మికుల వేతనాలు చెల్లించాలి ఏళ్ల తరబడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలి ఉద్యోగ గుర్తింపు కార్డును కార్మికులకు ఇవ్వాలన్నారు మల్టీ పర్పస్ పని విధానంతో గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి కార్మికుల నియామకానుసారం పని కల్పించాలన్నారు



మన గ్రామాలలో చెత్తను పారిశుద్ధ్యన్ని శుభ్రం చేసి ప్రజలకు ఆరోగ్య రక్షణ ఇచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డు కల్పించకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వానికి పేద వర్గాలపై పారిశుద్ధ్య కార్మికులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్పందించి మన దేశ సేవకులు ఆరోగ్య ప్రదాతలైన పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు వారి తరుపున ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# కష్టపడే వారికి పార్టీ పెద్దలు ఎల్లప్పుడూ గుర్తిస్తుంది

## రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాబు

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 8:

పార్టీ లో కష్టపాడే వారికి పార్టీ పెద్దలు ఆయ పదవులు కేటాయిస్తారని ఇండియన్ నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాబు అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ లో నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గ సభ్యులకు పూలమాల, శాలువ తొ ఘనంగా సన్మానించారు.

పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఆనంద్ గారికి ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చిరంజీవి గారికి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నికైన అశోక్ గారికి సన్మానించిన ఇండియన్ నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాబు సన్మానించడం జరిగింది నారాయణఖేడ్ ప్రజలకు సిపిఐ ఏఐటీయూసీ సేవలు మరిన్ని అందే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు ప్రజల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులు వీరన్నారు ఈ కార్యక్రమంలో బసవరాజ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణ ప్రజల మనసుల్ని గెలుచుకున్న ధైర్యవంతుడు సమర్థవంతమైన నాయకుడు





**.సిట్ విచారణలో అధికార పార్టీపై నమ్మకం లేదు**

**. తక్షణమే ఈ అంశాన్ని సిబిఐకి అప్పగించాలి**

**.ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 08

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సిట్ విచారణ సందర్భంగా ఎల్కతుర్తి మండలం నుండి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ కి సపోర్టుగా దిల్కుశ గెస్ట్ హౌస్ నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్ళిన బిజెపి ఎల్కతుర్తి మండల నాయకులు అనంతరం విలేకరులతో శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల మనసుల్ని గెలుచుకున్న ధైర్యవంతుడు సమర్థవంతుడు ఆయన కరీంనగర్ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించి భారతీయ జనతా పార్టీలో ప్రముఖ నాయకుడిగా ఎదిగాడు ఆయన నేతృత్వంలో తెలంగాణ లో పార్టీ శక్తివంతంగా తయారైంది ప్రజాసంగ్రామ యాత్ర ద్వారా తెలంగాణ వ్యాప్తంగా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకునీ వారికి వెన్నంటి ఉన్న వ్యక్తి అన్న అన్న అంటూ పిలిచే యువతకు ఆదర్శంగా నిలిచాడు ఇలాంటి ప్రజా నాయకుడు తెలంగాణకు బిజెపి పార్టీకి దొరకడం మాకు చాలా అదృష్టంగా భావిస్తున్నాం అదేవిధంగా ఈ సిట్ విచారణ లో కాంగ్రెస్ పార్టీపై మాకు ఎలాంటి నమ్మకం లేదని దీనిని కచ్చితంగా సిబిఐకి అప్పగించాలని మేము మా మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం

# గృహప్రవేశంలో ప్రభుత్వ చీఫ్ వీఫ్

తాండూరు, ఆగస్టు 8 :

కాంగ్రెస్ నాయకుడి నూతన గృహప్రవేశంలో ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణం లోని సాయిపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బంటు మల్లప్ప నూతన గృహప్రవేశం జరుపుకున్న సందర్భంగా నివాసానికి వెల్లి బంటు మల్లప్ప కు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, భగవాన్ తదితరులు ఉన్నారు.



# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు

**పోలింగ్ కేంద్రాలకు బూతు స్థాయి ఏజెంట్లను తప్పని సరిగా నియమించాలి**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని, వంద శాతం ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఏజెంట్ల నియామకం ఆగస్టు 14 లోపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు.జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించి సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే విధంగా ప్రజలకు చేరే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు.100 సంవత్సరాలు పూర్తయిన ఓటర్లను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఏవైనా సందేహాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలతో పాటు 4 నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రా రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో మోదీ

## - మోడీ మదిలో ఆంధ్రప్రదేశ్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ ఆధ్వర్యంలోశుక్రవారం తాడిపూడి గ్రామం లో మోడీ సుపరిపాలన , పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు.. ఈ కార్యక్రమ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించారు..

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో మోడీ నిలిచారని అలాగే మోడీ మదిలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు.మోడీ పరిపాలనలో దేశ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తారన్నారు అలాగే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు తన వంతు తాడిపూడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మండల బిజెపి అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి కృష్ణ, బత్తుల విష్ణు, నామ భీమరాజు, ఎలుగుబంటి బాలకృష్ణ, ఇమ్మని అనసూయమ్మ ,జొన్న కోటి రవితేజ, కొండేపాటి వెంకట సత్యనారాయణ, నామ గణేష్, కోట నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి

**తాండూరు, ఆగస్టు 8 :**

వివాహ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి హాజరై వాదువరులను ఆశీర్వాదించారు.

యాలాల్ మండల్ నాగసముందర్ గ్రామానికి చెందిన ఈడిగి పద్మ - వెంకటయ్య గౌడ్ కుమార్తె సహస్ర - శ్రీశైలం గౌడ్ ల వివాహం జరిగినది. ఈ సందర్భం గ్రామానికి వెళ్లి అతిత్యాన్ని స్వీకరించి నూతన జంటను ఆశీర్వదించారు. వేడుకలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పార్వత్ రెడ్డి, భాస్కర్ చారి, బషీర్, వెంకటయ్య గౌడ్, సాయి నాథ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ... ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రద్రం చేయాలన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

వేడుకలకు వచ్చే అతిథికి పోలిసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.

వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, ఎం.సుదీర్, జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్, అడిషనల్ ఎస్పి మురళీధర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగీలాల్ వరంగల్ హనుమకొండ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన ఆయన వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు.




# వచ్చే స్థానిక ఎన్నికలపై బిజెపి సమావేశం ఏర్పాటు





**ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగిరేలా చూడాలని ధీమా వ్యక్తం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం**

**తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రతాప్ రెడ్డి**

**నవాబు పేట్ మండల అధ్యక్షులు చంద్రకాంత్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు నవాబ్పేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కారేశాల లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్లో నిర్వహించడం జరిగింది

మండల అధ్యక్షులు చంద్రకాంత్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు కే.ఎస్ రత్నం గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రతాప్ రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోవు జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచుల ఎన్నికలలో విజయ డంక మోగించాలని...కాంగ్రెస్ గెలిచి రెండు సంవత్సరాలు అవుతున్న వస్తున్న ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరు గారెంటీలంటూ ప్రజలను మోసం చేశారని, అంతకుముందు పది సంవత్సరాలు టిఆర్ఎస్ కూడా ప్రజలను మోసం చేసి స్కీములతో, ప్రాజెక్టులతో స్కాములు చేశారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఇప్పుడు తెలంగాణలో బిజెపి సరైన ప్రత్యామ్నాయమని బీజేపీ వైపే ప్రజలు చూస్తున్నారని ప్రస్తావించారు

ఈ రాష్ట్ర ఐటీ సెల్ కో-కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సార జగన్, దళిత మోర్చా అధ్యక్షులు గాలయ్య (హర్ గర్ తిరంగా కార్యక్రమం మండల కన్వీనర్) మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాజీ, కౌన్సిలర్ జైపాల్ రెడ్డి, సర్పంచులు ఉపసర్పంచులు, మండల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయాలి

## ఆదివాసి పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహేష్,కృష్ణ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

సుదీర్ఘకాలంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని, ఆదివాసి పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహేష్,కృష్ణ అన్నారు. శుక్రవారం ఆ సంఘ నెలవారి సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టుల స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీఓ తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టులకు అవార్డుల ప్రధానం, రాష్ట్ర కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హెూం నిర్మాణం తదితర అంశాలు

ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.జర్నలిస్టుల దాడులను అరికట్టాలని, జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటూ జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటి, రామ్, లక్ష్మేశ్వరరావు, దిలీప్, విజయ్, బాలు, పాల్గొన్నారు.



# సృష్టి" కేసులో తీగ లాగితే డొంక కదులుతుంది!

**విశాఖపట్నం నీలగిరి వార్త ప్రతినిధి**

సికింద్రాబాద్ సృష్టి,ఫెర్టిలిటీ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తుంది, ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య 24 కు చేరింది, పోలీసులు దర్యా ప్తును మరింత ముమ్మరం చేశారు విచారణలో భాగంగా అక్రమాల సృష్టికి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. వైద్య వర్గాల్లో 'సృష్టి' ఫెర్టిలిటీ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పెంచింది. తాజాగా ఈ కేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కేజీహెచ్,కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది.ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం.ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది.ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80



మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# వర్షాల దృష్ట దేవరకొండ డివిజన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**దేవరకొండ నీలగిరి వార్త**

భారత వాతావరణ శాఖ, హైదరాబాద్ వారు జారీ చేసిన తాజా వాతావరణ సూచన ప్రకారం, నల్గొండ జిల్లా పరిధిలో 07.08.2025 నుండి 09.08.2025 వరకు భారీ వర్షాల హెచ్చరిక జారీ చేయబడినది.

ఈ నేపథ్యంలో, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక సహా అన్ని సంబంధిత శాఖలకు తగు సిద్ధత, సమన్వయం, మరియు స్పందన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయబడినవి.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు, దేవరకొండ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 24%ఇ%7 పద్ధతిలో డివిజనల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినది.భారీ వర్షాల కారణంగా తలెత్తే అత్యవసర పరిస్థితులు, వరదల వల్ల కలిగే ప్రమాదాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో, సహాయం మరియు సమాచారం కోసం ఫోన్ నంబర్: 8179199255 కు సంప్రదించగలరు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, వర్షాకాలంలో భద్రతా నియమాలను పాటించి, అవసరమైతే స్థానిక అధికారుల సూచనలను అనుసరించవలసిందిగా విజ్ఞప్తి.




# గాంధీజీలో ఘనంగా రాఖీ వేడుకలు

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 08:**

మండల కేంద్రంలోనిస్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చుని రాఖీ ప్రత్యేకత తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్ అని, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం ఈ పండుగని అన్నారు. రాఖీనాడు సోదరీమణులు తమ సోదరులకు చేతికి రాఖీ కట్టి, ఆశీర్వాదం పొందుతారని, తన చెల్లి లేదా అక్కకు సోదరులు కట్నం లేదా మంచి గిఫ్ట్ ఇస్తుంటారన్నారు. రాఖీ పండుగ అంటే అన్నాచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్లకు చాలా ఇష్టమైన పండుగ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం ,రామేశ్వరి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో గాంధారి మండలానికి స్టేడియం మంజూరు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి నియోజకవర్గ%శీ% గాంధారి మండల కేంద్రం లో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో మినీ స్టేడియం ఏర్పాటు కు 5 ఎకరాల భూమి ని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Lands –Kamareddy District – Alienation of Government land to an extent of Ac.5.00 gts in Sy.No.546 situated at Gandhari (V&M), Kamareddy District in favour of District Youth & Sports Officer, Kamareddy on free of cost for Construction of Mini Stadium – Orders -Issued.

REVENUE (LAND ADMINISTRATION.IV) DEPARTMENT

G.O.Ms.No.85. Dated:01.08.2025.
Read the following:-

1. From the Collector, Kamareddy District, Lr.No.E2/4070/2024, Dt.16.12.2024.
2. From the CCLA, TG, Hyderabad. Lr.No.Assn.III/2885967/2025, dt.26.03.2025.
3. From the GA (Cabinet) Department, U.O.No.349/2025, dt.28.07.2025

&&&

ORDER:-

In the circumstances reported by the District Collector, Kamareddy District/ the Chief Commissioner of Land Administration, Telangana, Hyderabad and as recommended by the Telangana Land Management Authority, in the references 1st and 2nd read above, Government after careful examination of the matter, hereby alienate the Government land to an extent of Ac.5.00 gts in Sy.No.546, situated at Gandhari (V&M), Kamareddy District in favour of District Youth & Sports Officer, Kamareddy, on free of cost for construction of Mini Stadium at Gandhari, in terms of G.O.Ms.No.571, Revenue (Assn.I) Department, dt.14.09.2012.

2. The Chief Commissioner of Land Administration, Telangana, Hyderabad and the Collector, Kamareddy District shall take necessary further action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

LOKESH KUMAR D.S.
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Chief Commissioner of Land Aadministration, Telangana, Hyderabad
The Collector, Kamareddy District.
Copy to:-
The PS to Principal Secretary to CM,
The OSD to Hon'ble Minister for Revenue,
The OSD to Chief Secretary to Government,
The PS to Secretary to Government,

చేసింది.

త్వరలోనే స్టేడియం నిర్మాణం కూడా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.గాంధారి మండల యువతకు ఎంతో ఉపయోగపడే స్టేడియం మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియచేసారు.



# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు - స్వచ్ఛతకై తొలి అడుగు

## మున్సిపల్ కమిషనర్ సుదర్శన్

**దేవరకొండ నీలగిరి వార్త**

100 రోజుల ప్రణాళిక లో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు, వివిధ విభాగాల సిబ్బందికి బొడ్డుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చేత మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఆరోగ్యం, పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. తదనంతరం బి.పి, షుగర్, హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు నిర్వహించి %ఱతీ%.విజయ గారి సూచన మేరకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మెప్మా టి ఎం సి జగమంతు, హెల్త్ అసిస్టెంట్–లింగయ్య, భవాని, కవిత, మునిసిపల్ సిబ్బంది రవికుమార్, రమాకాంత్, జవాన్ శరత్, పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఇది అప్రజాస్వామికమైన చర్య దాడి. బీసీ నేత సురేష్ యాదవ్

**మిర్యాలగూడ/ ఆగస్టు 8 / నీలగిరి వార్త**



ఇప్పుడిప్పుడే రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతున్న బీసీలపై దాడి చేసి వారిని బయ భ్రాంతులకు గురి చేస్తూ వారి ఎదుగుదలకు అడ్డుకట్ట వేస్తున్నారని బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ అన్నారు. ఏపీలో వైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన బీటెక్ రవి అనుచరులు దాదాపుగా వంద మంది పథకం ప్రకారం ఒక్కసారే రమేష్ యాదవ్ పైన రాడ్లతో కత్తులతో వివిధ మారణాయుధాలతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడి దాడి అనంతరం వాహనంపై పెట్రోల్ పోసి తగల పెట్టే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న గ్రామ ప్రజలు అప్రమత్తం అవ్వగా దుండగులను తరిమి కొట్టారని అన్నారు. బీసీలపై దాడి చేయడం అప్రజాస్వామ్యం అని ఈ దాడిని బీసీ సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామనీ దాడికి పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని సురేష్ యాదవ్ డిమాండ్ చేసారు

# ఘనంగా పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 8:**

పండుగ సాయన్న సేవలు మరువలేనివని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నల్గొండ జిల్లా కార్యదర్శి కట్ట నాగరాజు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలను బానిసత్వం నుండి, పెత్తందారీ వ్యవస్థనుండి విముక్తి చేయడానికి, ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం కోసం, కులాల, మతాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రజా వీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కట్ట స్వామి, బయ్య లింగస్వామి, కట్ట శ్రీకాంత్,కట్ట సాయి, మండలి నరసింహ, తోకలి లింగస్వామి, కట్ట జాకేశ్, కట్ట రమేష్, భయ్య మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రత కోసం ఆగస్టు మాసంలో ప్రత్యేక డ్రైవ్‌లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి**



రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలు రక్షించాలనే లక్ష్యంతో ఆగస్టు నెలలో ప్రతి వారం ఒక ప్రత్యేక అంశంపై రహదారి భద్రత డ్రైవ్‌లు నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, తెలిపారు.రాష్ట్ర డీజీపీహరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు డ్రంకన్ డ్రైవ్, అతి వేగం (ఓవర్‌స్పీడ్), హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాద ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) వద్ద నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని ఎస్పీ తెలిపారు.

**డ్రైవ్ ముఖ్యాంశాలు:**

మద్యం సేవించి వాహనం నడిపే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఉపశమనం లేదని, కఠినంగా కేసులు నమోదు.నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంతో వాహనం నడిపి ఇతరులకు ప్రమాదం కలిగించే వారిపై కఠిన చర్యలు.హెల్మెట్ ధరించకపోతే చలానా విధింపు, అలాగే హెల్మెట్ ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు.ప్రమాదాలు తరచుగా జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు. సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి లైటింగ్ సౌకర్యాలు, ఇంజినీరింగ్ మార్పులు, మధ్య విభజనలో అక్రమ మార్గాల మూసివేత, మొక్కల తొలగింపు వంటి చర్యలు.ఎస్పీ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ నుండి పైస్థాయి పోలీస్ అధికారులు ప్రతిరోజు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, నమోదు చేసిన కేసుల వివరాలను జిల్లా కేంద్రానికి పంపించాలి. ఆగస్టు నెలలో ప్రతి వారం ఒక అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రమబద్ధమైన అమలు జరగాలని ఆయన ఆదేశించారు.

# దేవరకొండ లయన్స్ క్లబ్ భవనానికి టేబుల్స్ అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనానికి ఐదువేల రూపాయల విలువగల రెండు టేబుల్ను లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ శ్రీ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి గారు ఆయన సొంత ఆర్థిక సహాయంతో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ భవనంలో జరిగే ఎటువంటి సమావేశాలకు టేబుల్స్ అవసరం గుర్తించి అందజేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, శివకృష్ణ, ఆప్తమాలిస్టు హరి, తదితరులు పాల్గొన్నారు




# సినీ కార్మికుల సమ్మె వినోదాల సమ్మె కాదు బ్రతుకు కొరకు పోరాట సమ్మె

## టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

**నీలగిరి వార్త హుజూర్ నగర్**



సినీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి సినీ నిర్మాతలను డిమాండ్ చేశారు.

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శీతల రోషపతి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది చలన చిత్ర పరిశ్రమకు సంబంధించి అందులో పనిచేస్తున్న కార్మికులతో ఆరు నెలల నుంచి చర్చలు జరుగుతున్నా ఇంతవరకు సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులు గత ఐదు రోజుల నుండి సమ్మె చేయటం జరుగుతుందని అన్నారు.ప్రధానంగా డాన్సర్స్,ఫైటర్స్ వివిధ రంగాల నుంచి పనిచేసేవారు సుమారు 8 గంటలు పని చేయాల్సి ఉండగా 15 నుంచి 18 గంటలు పనిచేస్తున్నారని,వారు అడిగిన ఉన్న వేతనంపై 30 శాతం పెంచాలని, వారు అడగడం న్యాయమేనని,తక్షణమే వారు అడిగిన డిమాండ్లను పరిష్కరించాలని గుర్తు చేశారు శీతల రోషపతి. వందల కోట్లు రెమినేషన్స్ పెంచుతూ టిక్కెట్ రేటు పెంచుకుంటూ నిర్మాతలు కార్మికుల వేతనాలు పెంచడం దగ్గరకు వచ్చేసరికి ఎందుకు అశ్రద్ధ వహితున్నారని, పెంచక పోగా ఫెడరేషన్ కార్మికులపై కోర్టుకెళ్ళటం సరి అయింది కాదని అన్నారు.ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,చలన చిత్ర పరిశ్రమ అంటే అన్ని వర్గాలకి ఇష్టమైన సంస్థ అని,ఆ సంస్థలో ఉన్న హీరోలు నిర్మాతలపై ఒత్తిడి తెచ్చి ఫెడరేషన్ కార్మికులకు న్యాయం చేయాలని, సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నం చేయాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రోషపతి కోరారు.

## తెలంగాణ గ్రామీణ మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులపై పార్లమెంట్ లో ప్రశ్నించిన

### - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య విద్య, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలంటూ పార్లమెంట్ లో వరంగల్ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. ప్రధానంగా గ్రామీణ మెడికల్ కళాశాలల్లో డాక్టర్లు మరియు సిబ్బంది, అధ్యాపకుల నియామకాలు, ల్యాబ్స్, లైబ్రరీలు, హాస్టళ్లు, వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ టూల్స్ గ్రామీణ సేవలకు ప్రోత్సాహకాలు వంటి అంశాలపై వరంగల్ ఎంపీ వివరణ కోరారు.లోక్సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియా పటేల్ సమాధానం ఇచ్చారు. కొత్త మెడికల్ కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు 2023 నిబంధనల ప్రకారం తప్పనిసరి చేస్తూ అధ్యాపకుల హాజరు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. 2024%-%25లో ఎన్హెచ్ఎం కింద తెలంగాణకు 67.16 కోట్లు,ప్రధాన్ మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ. 208.82 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దూర ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేక భత్యాలు, నిపుణులకు గౌరవ వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర పథకం కింద తెలంగాణలోని 9 మెడికల్ కళాశాలలకు 511 పిజి సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్కు 92 సీట్లు కు గాను మొదటి దశల 89 సీట్లకు 7.47 కోట్లు విడుదల చేయాగ, రెండో దశలో 3 సీట్లకు 2.15 కోట్లు విడుదల చేసినట్లు తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామీణ మెడికల్ కళాశాలల్లో సదుపాయాలను కల్పించడంతోపాటు సిబ్బంది కొరత లేకుండా చూడాలని ఎంపీ కోరారు. మెడికల్ కళాశాలలకు మరిన్ని ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

## 32వ డివిజన్లో మున్సిపల్ కార్మికులతో రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్న

### - స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి

### ప్లాస్టిక్ రహిత రాఖీ పండుగ జరుపుకోవాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ పరిధిలో డిఆర్ సిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక డివిజన్ ప్రజలు ప్లాస్టిక్ రహిత జరుపుకోవాలని పర్యావరణ సహితంగా రాఖీ పండుగ చేసుకోవాలని పూలతో, చెట్ల ఆకులతో, పేపర్ తో తయారు చేసిన రాకీలతో స్థానిక డివిజన్లో మున్సిపల్ అధికారులకు, జవాన్లకి, మున్సిపల్ కార్మికులకి మరియు ప్రజలకి స్థానిక కార్పొరేటర్ ప్లాస్టిక్ రహిత రాఖీనీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ రేపు జరగబోయే రాఖీ పండుగను డివిజన్ ప్రజలంతా పర్యావరణ సహితంగా ప్లాస్టిక్ రహితంగా జరుపుకొని ప్రజలంతా సుఖశాంతాలతో ఉండి రాబోయే రోజులలో ప్లాస్టిక్ రహిత డివిజన్ గా తీర్చిదిద్దుతానని డివిజన్ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు డిఆర్ సిసి ఉరుసు గుట్ట ఆపరేటర్ మాదాసి సుమలత, సూపర్వైజర్ రాజు, జవాన్లు ఓరుగంటి జీవన్, సారంగపాణి, కిరణ్, మున్సిపల్ కార్మికులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనము దేశానికి రక్ష అంటూ విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ ఉత్సవాన్ని నిర్వహించుకున్నారు, అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని కరీమాబాద్ లో గల స్థానిక న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నిర్వహించారు, కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారుకరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ అన్నాచెల్లెల బంధానికి ప్రతీక ఈ పండుగ అన్నారు, విద్యార్థులంతా, ప్రజలంతా అన్నాచెల్లెళ్ల వలె కలిసి ఉండాలని సమస్యలను సమిష్టిగా అధిగమించాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారని వారు తెలిపారు.



# ముదిగొండలో 'పల్లెబాట', 'పొలంబాట' కార్యక్రమం నిర్వహణ





ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 8.

ముదిగొండ: ముదిగొండ మండలంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చిరుమర్రి, గోకినపల్లి గ్రామాలలో ఈరోజు "పల్లెబాట", "పొలంబాట" కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఏడీఈ బి. రామకృష్ణా రావు, ఏఈ ముదిగొండ ఎం. శ్రీనివాస్, ఏఈ/పమ్మి వి. నారాయణ, స్థానిక విద్యుత్ వినియోగదారులు, రైతులు, విద్యుత్ శాఖ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, బట్టలు ఆరేసేటప్పుడు విద్యుత్ తీగలను లేదా ఇనుప తీగలను వాడకుండా, ఇన్సులేటెడ్ వైర్లు లేదా నైలాన్ తాడులను ఉపయోగించాలని కోరారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, గృహ వినియోగదారులకు నైలాన్ వైర్లను పంపిణీ చేశారు.

అదేవిధంగా, వ్యవసాయ రైతులు కెపాసిటర్లను ఉపయోగించాలని, ట్రాన్స్ఫార్మర్లను సొంతంగా మరమ్మతులు చేయవద్దని సూచించారు. గ్రామాల్లో ఇళ్ళపై నుంచి వెళ్లే విద్యుత్ వైర్లను పక్కకు మార్చడం, కొత్త గృహ వినియోగదారులకు ఎల్ టి ఎక్స్టెన్షన్ చేయడం, స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉన్న చోట మిడిల్ పోల్స్ వేయడం, పాత స్తంభాలను మార్చడం వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# దశాబ్ద కాలంగా కలగా ఉన్న ఆత్మగౌరవ ప్రతీకలను సాకారం చేసిన నాయినీ

### బస్తీ ప్రజల బాధలకు చరమగీతం పడిన ప్రజా ప్రభుత్వం.

### మంత్రి పొంగులేటి చేతుల మీదుగా ప్రారంభం.

### కాళోజీ కళాక్షేత్రంలో అర్హులైన 592 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల మంజూరు పత్రాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 30 డివిజన్ బాలసముద్రంలో నిర్మించిన రెండు పడకల ఇండ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం రోజున ఎంతో అట్టహాసంగా సాగింది.జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్,కమిషనర్ చౌహాత్ బాజ్ పాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,శాసన సభ్యులు శ్రీ కే ఆర్ నాగరాజు ,శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి %ఖఖణూ% చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తొలుత మంత్రి అంబేద్కర్,జితేందర్ నగర్ కాలనీలలో నిర్మించిన రెండు పడకల ఇళ్లలో వికలగులకు ఇళ్లను కేటాయించి కొబ్బరికాయ కొట్టి ,శంకుస్థాపన చేశారు.ఇళ్ల ఆవరణ మొక్కలు నటి లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో 592 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిర్మాణం జరిపించినప్పటికీ సుమారు 500 మంది లబ్ధిదారులను నానా ఇబ్బందులు గురి చేసిన మాట వాస్తవం.కేవలం గత పాలకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేద ప్రజలను ఆయుధంగా వాడుకున్నారు.ప్రతి నాయకులు ఇళ్లు కేటాయిస్తామని చెప్పు కోట్లు దండుకొన్నారు.కానీ నేడు నాకు ఎటువంటి ఓటు బ్యాంకు అవసరం లేకుండా చరిత్రలో నిలిచిపోయేలా పట్టాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు ఇస్తామని డబ్బులు తీసుకున్న వారికి నేను అండగా ఉంటా మీరు ఎవరెవరికి డబ్బులు ఇచ్చారో నాకు చెప్పండి.ఉన్న ఇండ్లకంటే మూడంతలు డబ్బులు వసూలు చేసిన ఘనత వారిది.మేము అర్హతే కొలమానంగా చేసుకొని బి ఆర్ ఎస్,బీజేపీ,కాంగ్రెస్ అని చూడలేదు.ఎవరి వద్దకూడా డబ్బులు తీసుకున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.పదేళ్లుగా పెండింగ్ ఉన్న పంపిణీ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయం పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని అయిన కూడా ప్రజలు గెలిపించిన ప్రతినిధిగా నేను ఈ కార్యక్రమాన్ని పేద ప్రజలకోసం చేస్తున్నానని తెలిపారు.ఇల్లు కేటాయింపు కోసం జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులను ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు.జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి పశ్చిమ నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని కోరారు.గత పాలకుల చేతిలో వరంగల్ నగరం చాలా వెనుకబడి ఉందన్నారు.మంత్రి పొంగులేటి మాట్లాడతూ 500 ఇళ్లను చూపి కోట్లను దండుకున్నారు.ఇళ్లను చూపించి రాజకీయం చేసిన బి అఆర్ ఎస్ నేతలు.. రెండు కారణాలతో ఆనాటి ప్రభుత్వం కట్టిన ఆరు సంవత్సరాలలో ఇళ్లు మంజూరు చేయలేదు. ముఖ్యమంత్రి సూచన,సలహాలతో పార్టీలకు అతీతంగా ప్రజలు కోసం ముందుకు వచ్చిన ఘనత ఎమ్మెల్యే నాయిని ది లబ్ధిదారుల ఎంపికలో






పారదర్శకత పాటించారు.592 ఇళ్లలో నూరు శాతం నికార్సైన లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ చేశారు.పట్టణంలోనే చాలా విలువగలిగిన ప్రాంతంలో ఇళ్లను మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఇంకా అర్హులు కొంత మంది ఉన్నారని చెప్తున్నారు.అతి కొద్దిరోజుల్లో వారికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా లబ్ధి చేకూరుస్తాం.నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్లు కాకుండా మరిన్ని కావాలని కోరుతున్నారు.ఇద్దరు జిల్లా కలెక్టర్లు వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.18 నెలల్లో ఈ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని ,అభివృద్ధిని సమపాళిగా అమలు చేస్తున్నాం.జోడెడ్ల మాదిరిగా పేదవారికి అండగా ఉండాలని,పేద వారికి హక్కుల చేర్చుకోవాలని చూస్తున్న ప్రభుత్వం అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు

### చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించిన మిల్స్ కాలనీ పోలీసులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం అజాం జహి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పోలీసు జాగృతి కళాబృందం వారిచే మహాత్మ జ్యోతి పులే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ నందు గల విద్యార్థులకు డ్రగ్స్ , ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, చట్టాల గురించి ఇతర ఇతర విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, శ్రావణ్ కుమార్, %యా×% పోలీసు జాగృతి కళాబృందం సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి.
- కమిషనర్ తో కలిసి ఆర్ పి లకు మొక్కలు అందజేసిన చేసిన మేయర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి (రిసోర్స్ పర్సన్ )లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో మెప్మా కు చెందిన ఆర్ పి లకు మొక్కల అందజేత కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మొక్కలను అందజేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మైదాన ప్రాంతాలు ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటడమే కాకుండా ఇండ్లలో కూడా మొక్కలు నాటాలని కోరుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను అందజేయడం జరుగుతుందని, కార్పొరేషన్ తరఫున నర్సరీలలో మొక్కలు పెంచి అందజేయడం జరుగుతుందని, మొక్కలను నాటకుండా వృధాగా వదిలేస్తే కమిషనర్ చర్యలు తీసుకుంటారని రిసోర్స్ పర్సన్ లు స్వయం సహాయక బృంద సభ్యురాలు మొక్కలను వృధాగా పడవేయకుండా కచ్చితంగా నాటేలా చూడాలని, నగరాలలో కుండీలలో మొక్కలు పెంచే సాంప్రదాయం మొదలైందని, కుండీలలో కూడా మొక్కలను పెంచవచ్చునని, ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని ప్రజలు కోరిన మేరకు ఔషధ పండ్ల మొక్కలను అందజేయాలని నగర పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించి పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. పార్కులను, బండ్ లను అభివృద్ధి చేయడం వంటి కార్య క్రమాలు చేపట్టడం జరిగిందని, ఇక డోర్ టు డోర్ (హోమ్ సైడ్) మొక్కల పంపిణీ కార్యక్రమం మిగి లిందని ఇట్టి కార్యక్రమాన్ని ఆర్పీలు విజయ వంతంగా పూర్తి చేసినట్లయితే వన మహోత్సవ కార్యక్రమం నగరంలో విజయవంతం అవుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.




కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేలా ప్రతి గృహానికి బల్దియా నుండి మొక్కలను అందజేయడం జరుగుతుందని, సోమవారం నుండి ప్రతి వార్డులో కార్యక్రమాలు ఏర్పాటు చేసి మొక్కలను అందజేయాలని, ప్రతి ఇంటికి మొక్కలను అందజేసే కార్యక్రమంలో ఆర్పీలది ప్రత్యేక బాధ్యత అని, సానిటేషన్ హార్టికల్చర్ విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్థానిక కార్పొరేటర్ సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి టి ఎం సి రమేష్ సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ వరంగల్ హనుమకొండ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ రాధాకృష్ణ గార్డెన్స్ వరంగల్ నందు జరిగినది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలని ఆ పరిష్కారం కోసం జాబ్ మేళా ఏర్పాటు చేశామని ఈ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు పెట్టిన కోడ్ తో అప్లై చేసుకోవాలని ఈ జాబ్ మేళాలో జిల్లా యంత్రాంగాన్ని ఆహ్వానిస్తున్నామని ఇట్లాంటి జాబ్ మేళాలో వచ్చే కంపెనీస్తో మన జిల్లాలో ఉండబడిన నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మెగా జాబ్ మేళాలో 35 నుంచి 40 కంపెనీలు హాజరవుతున్నవి సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, %జ్రూ,ాంజూ% ఇతర విభాగాల జిల్లా యంత్రాంగాన్నిమొదలగు వారిని ఆహ్వానిస్తున్నాము జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శి వంగవీటి అశోక్ కుమార్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందే శ్రీనివాస్ గుప్తా రాజకీయ చైర్మన్ పొట్టి శ్రీనివాస్ ఆర్యవైశ్య మహాసభ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, నాగభూషణం అంచురి వేణుగోపాల్ మహాసభ వరంగల్ యూత్ అధ్యక్షుడు యాద రవి అనంతుల వేణు . సుధాకర్ మురళి సనిక రమేష్ అల్లాడి వీరభద్రయ్య అనంతుల వీరేందర్ సురేందర్, పాల సత్యనారాయణ, నాగరాజు అయితే రాజు రాజు శ్రీరామ్ శ్రీనివాస్ . శ్రీరామ్ రవీందర్ పుల్లూరు రఘుబాబు సోమా అనంతుల మహంకాళి మూర్తి శ్రీరాం రవీందర్ మొదలవారు పాల్గొన్నారు.




## సికేం ప్రసూతి దావఖానాలో వైద్యులు సిబ్బంది దురుసు ప్రవర్తన పై ఆందోళన బాట పట్టిన గర్భిణీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హస్పిటల్లో వైద్యులు, నర్సులు తమ పై దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ ఆరోపణ మనుషులా, కుక్కలా అంటూ అవమానకర వ్యాఖ్యలపై ఆందోళన.హాస్పిటల్ గేటు వద్ద గర్భిణీల ధర్నా స్పందించి ఆర్ఎంవో దృష్టికి తీసుకెళ్లిన హెడ్ కానిస్టేబుల్ రవీందర్.సకాలంలో స్పందించిన %=మీా% డాక్టర్ మంద సృజన్.. వచ్చే సోమవారం అందరికీ స్కానింగ్ చేస్తామని హామీ. హామీతో ధర్నా విరమించిన గర్భిణీలు.



## మంత్రి పొంగులేటికి పూల మొక్కతో స్వాగతం పలికిన నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గం పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల ప్రారంభోత్సవానికి హనుమకొండ చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఆర్ బి గెస్ట్ హౌస్ లో పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన నగర మేయర్ గుండు సుధారాణి.



## మంత్రి పొంగులేటికి పూల మొక్కతో స్వాగతం పలికిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గం పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల ప్రారంభోత్సవానికి శుక్రవారం ఉదయం హనుమకొండ చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్ బి గెస్ట్ హౌస్ లో పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,



## శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శ్రావణ మాసం వరలక్ష్మీవ్రతం శుక్రవారం సందర్భంగా భక్తులు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడిబియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారి దర్శనమునకు బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు మరియు ప్రసాద వితరణ ఏర్పాట్లు దేవాలయ చైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్కుమార్ రెడ్డి, శ్రీమతి మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, ఓరుగంటి పూర్ణచందర్, శ్రీ పాలడుగుల ఆంజనేయులు, శ్రీ బింగి సతీష్, శ్రీ అనంతుల శ్రీనివాస్ రావు, శ్రీ జారతి వెంకటేశ్వర్లులు పర్యవేక్షించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ ఈఓ రామల సునీత ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ముత్తయిదువలు వాయినాలు ఇచ్చుకున్నారు.శుక్రవారం అమ్మవారిని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ దాస్యం వినయభాస్కర్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



## సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయండి

నగర మేయర్ గుండు సుధారాణి

సాస్కి పథకం విధి విధానాలను మేయర్ కు వివరించిన కమిషనర్ అధికారులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (సాస్కి) పథకం ప్రతిపాదనల రూపకల్పనపై కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ స్కీమ్ యొక్క విధి విధానాలను మేయర్ కు వివరిస్తూ 10 లక్షల జనాభా కేటగిరి విభాగం లోకి నగరం వస్తుందని ఇందులో భాగం గా స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ యూనిక్ ఐ డి హౌస్ నెంబర్ లు బావుల రీచార్జింగ్ నీటి వనరులపునరుద్ధరణ ప్రభుత్వ ప్రైవేటు అసెస్మెంట్ ల మ్యాపింగ్ నైబర్ హుడ్ పార్క్ ల ఏర్పాటు వాటర్ సప్లై స్టాం వాటర్ డ్రైన్స్ జీ ఐ ఎస్ మ్యాపింగ్ వంటి అంశాలను వివిధ దశలలో చేయడం వల్ల నగరాభివృద్ధికి దశల వారీగా నిధులు (ఇంటెన్సివ్స్) లభిస్తాయని ఇందులో కొన్ని అంశాలకు డి పి ఆర్ సిద్ధం చేయాల్సి ఉంటుందని, మరోకొన్నిటికి నేరుగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్యక్రమ అమలుకు సంబంధించి సమగ్ర వివరాలను సాధ్యా సాధ్యాలను అధ్యయనం చేసి డి పి ఆర్ సంబంధిత అంశాలకు రూపకల్పన చేయాలని, మిగతా వాటికి నేరుగా ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డి ఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వరసు సెలవులతో గ్రామాలకు జనాలు ఆర్టీసీ బస్టాండ్లలో పడిగాపులు

హైదరాబాద్,ఆగస్ట్8నీలగిరి వార్త.

ఈ నెల 9వ తేదీ శనివారం రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు-చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులను ఆరా తీసారు.

# ఆర్ఆర్ఎస్ ఆధ్వర్యంలో స్కూల్ లలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్

## విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వివిధ స్కూళ్లలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలకు ముందు ముందుగా రక్షాబంధన్ విశిష్ట మరియు హిందూ సంస్కృతి సంప్రదాయ వివరించి అనంతరం నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం దేశానికి రక్ష అనుకుంటూ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు అర్జున్ సింగ్ మనోజ్ కుమార్ విశాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామంలో దారుణ హత్యకు గురైన సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు తల్లి గారైన ప్రేమలత కుటుంబ సభ్యులను పరామర్శించిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కోరేం సింగిల్ విండో చైర్మన్ కిషన్ రెడ్డి కిరణ్ రావు అజయ్ గౌడ్ అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ ఆత్మగౌరవ జ్వాల పండుగ సాయన్న జయంతి ఉత్సాహం

ముదిరాజ్ గర్వగాథ %-% పండుగ సాయన్న
వీరచరిత్ర మళ్లీ ప్రతిధ్వనించిన రోజు
150 ఏళ్ల క్రితం నిజాం నిరంకుశ పాలనలో
నిర్భయ పోరాటం చేసిన వీరుడు
ట్యాంక్ బండ్‌పై వీరుడి విగ్రహ ప్రతిష్టాపన కోసం ముదిరాజుల గళం
ఆయన జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలన్న డిమాండ్
పండుగ సాయన్న త్యాగాల జ్ఞాపకాలు యువతకు స్ఫూర్తి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

బహుజన ఆత్మగౌరవ దినోత్సవంగా ముదిరాజ్ ఐక్యత ప్రతిధ్వనించింది, ఎల్లారెడ్డి పట్టణంలోని ముదిరాజ్ సంఘభవనం వద్ద శుక్రవారం తెలంగాణ బంధూక్ ప్రజావీరుడు, ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న జయంతినీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముదిరాజ్ బంధుమిత్రులు, సంఘ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 150 ఏళ్ల క్రితం నిరంకుశ నిజాం పాలనలో ఎవరూ ఎదిరించలేని రోజుల్లో ఆనాడే పేదల గుండెల్లో ఆశాకిరణంగా నిలిచిన పండుగ సాయన్న, ధైర్యసాహసాలకు ప్రతీకగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వక్తలు గుర్తుచేశారు. ప్రజల కోసం ప్రాణాలకైనా భయపడని ఆయన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమాజ ప్రతినిధులు, హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ పైన పండుగ సాయన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని, అలాగే పండగ సాయన్న జయంతిని అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ముదిరాజ్ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, మన వీరుడి చరిత్రను యువతకు చేరవేయడం మనందరి బాధ్యత అని ముదిరాజ్ సంఘ సభ్యులు స్పష్టం చేశారు. భావితరాలు పండుగ సాయన్న త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ మండల గౌరవ అధ్యక్షుడు కుడుముల సత్యనారాయణ (మాజీ మున్సిపల్ చైర్మన్) అధ్యక్షుడు ప్యాలాల రాములు, కార్య నిర్వహణ అధ్యక్షులు దుద్దుల సాయిరాం, ఉపాధ్యక్షులు నీల సిద్దిరాములు, రవీందర్ మాజీ సర్పంచ్, బాలయ్య మాజీ సర్పంచ్,ఓట్లం భాస్కర్, జనరల్ సెక్రటరీ గౌనె శ్రీకాంత్, క్యాషియర్ మర్రి ప్రకాష్, మండల కమిటీ యూత్ అధ్యక్షుడు కిరణ్ తేజ, ఉపాధ్యక్షులు నీల రవి, జనుముల పోచయ్య , ముదిరాజ్ సంఘ సభ్యులు మాజీ ఎంపిటిసి సంతోష్, వెల్లుట్ల సంతోష్ కుమార్, బాలకిషన్, క్యాశ కిష్టయ్య, ఓట్లం సాయి, ఓట్లం రవి, సాయిలు, కన్నె బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్‌కు మద్దతుగా బీజేపీ శక్తి ప్రదర్శన

## వేములవాడ పట్టణ రూరల్ అధ్యక్షులు శ్రీధర్ పరమేష్

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్




నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా వేములవాడ పట్టణ రూరల్ శాఖ నాయకులు పాల్గొని బండి సంజయ్ కు మద్దతు తెలిపారు తెలంగాణ సమాజం సిగ్గుపడేలా అనేక మంది నాయకులు సామాన్యుల ఫోన్ కాల్స్‌ను టాపింగ్ చేయించి తండ్రీ కొడుకులు కేసీఆర్ కేటీఆర్‌ల బాగోతాన్ని ఆధారాలతో సహా సిట్ విచారణ కమిటీకి అందించేందుకు నేతలు హైదరాబాద్ తరలి వెళ్ళామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ తెలిపారు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సంఘీభావం ప్రకటించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో భాగ్యనగరంలో చేరారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సత్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో బీజేపీ శక్తి ప్రదర్శనగా ఈ తరలివచ్చిన నేతలు బహిరంగంగా ధ్వజమెత్తారు కార్యక్రమంలో వేములవాడ పట్టణ రూరల్ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పరమేష్ బీజేపీ నాయకులు యూత్ లీడర్స్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి శీను పట్టణ కార్యదర్శి చిక్కుడు మల్లేశం బుర్ర విష్ణు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రత ఘనంగా పూజలు




నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా వేములవాడ పట్టణ రూరల్ శాఖ నాయకులు పాల్గొని బండి సంజయ్ కు మద్దతు తెలిపారు తెలంగాణ సమాజం సిగ్గుపడేలా అనేక మంది నాయకులు సామాన్యుల ఫోన్ కాల్స్‌ను టాపింగ్ చేయించి తండ్రీ కొడుకులు కేసీఆర్ కేటీఆర్‌ల బాగోతాన్ని ఆధారాలతో సహా సిట్ విచారణ కమిటీకి అందించేందుకు నేతలు హైదరాబాద్ తరలి వెళ్ళామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ తెలిపారు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సంఘీభావం ప్రకటించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో భాగ్యనగరంలో చేరారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సత్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో బీజేపీ శక్తి ప్రదర్శనగా ఈ తరలివచ్చిన నేతలు బహిరంగంగా ధ్వజమెత్తారు కార్యక్రమంలో వేములవాడ పట్టణ రూరల్ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పరమేష్ బీజేపీ నాయకులు యూత్ లీడర్స్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి శీను పట్టణ కార్యదర్శి చిక్కుడు మల్లేశం బుర్ర విష్ణు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

## స్కూల్ ఆటోలు పిల్లల భద్రతే ప్రథమ కర్తవ్యం..

## సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఆటో మరియు ట్రాలీ డ్రైవర్లకు శుక్రవారం సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా స్కూల్ ఆటోలు వాటిలో ప్రయాణించే విద్యార్థుల భద్రత, మోటార్ వెహికిల్స్ చట్టంలోని నిబంధనలు అధిక లోడ్ మరియు అధిక ప్రయాణికులను ఎక్కించడంపై ఉన్న నిషేధం గురించి సవివరంగా వివరించారు.

ప్రమా దాలను నివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలు, డ్రైవింగ్‌లో అప్రమత్తత అవసరం వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు అదేవిధంగా స్కూల్ ఆటోలలో విద్యార్థుల సంఖ్యను పరిమితి కంటే ఎక్కువగా ఎక్కించరాదని ప్రయాణంలో ఎటువంటి అజాగ్రత్త కలిగిన ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చని హెచ్చరించారు ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నారుల ప్రాణ భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు. మీ జాగ్రత్త ఒక కుటుంబాన్ని సంతోషంగా ఉంచుతుంది అన్నారు ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఓవర్‌లోడింగ్ అధిక వేగం వలన జరిగే ప్రమాదాలు క్షణాల్లో ప్రాణాలు తీస్తాయి. కాబట్టి నియమాలు కచ్చితంగా పాటించాలి" అని డ్రైవర్లకు తెలియజేశారు కార్యక్రమంలో స్థానిక పోలీసులు ఆటో యూనియన్ ప్రతినిధులు ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పోలీసులు డ్రైవర్లకు అవగాహన కల్పించి తప్పక నియమాలను పాటించమని తెలియజేశారు.




# శ్వేతార్క గణపతి దేవాలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్త్రీలు ఎంతగానో పూజించే వ్రతం వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం రోజున ఈ యొక్క వరలక్ష్మి నిర్వహిస్తారు ఆ యొక్క వ్రతాన్ని మన దేవాలయంలో ఈరోజు సామూహికంగా బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజలు వ్రతాలు నిర్వహించడం జరిగింది తులత దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి పంచామృత పంచవర్ణ అభిషేకం నిర్వహించి షోడశోపచార పూజ అష్టోత్తర పూజ నిర్వహించి అనంతరం భక్తులందరూ అమ్మవారికి ఒడిబియ్యము సారే సమర్పణ చేసుకున్నారు అనంతరం సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయానికి ప్రముఖ నాయకులు పాల్గొన్నారు వ్రతంలో కథ శ్రవణం మహా మంగళ నిరాజనం నిర్వహించుకుని అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి హరికృష్ణ స్వామి శివం దువేది రోహిత్ ఉపాధ్యాయ మనోజ్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎంపీ సురేష్ షట్కార్ జన్మదిన వేడుకలు






**నీలగిరివార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకటరామిరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఆనందం పంచుకున్నారు. నాయకులు సురేష్ షట్కార్ గారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ప్రజా సేవలో మరింత విజయాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం మొత్తం ఐక్యత, స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ గఫర్, తిమ్మారెడి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వెల్లుట్ల సంతోష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ

### దళితుల పై కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

వైసిపి ఒక దళిత వ్యతిరేక పార్టీ అని ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు దళితుల మీద దమనకాండ కొనసాగించిందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కిడారి క్యాంప్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ కలియుగ వేంకటేశ్వర స్వామి కొలువైన పవిత్రమైన తిరుమల తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదని ,ఇది దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనమన్నారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు క్రూరంగా కొట్టారు. ఈ దారుణ ఘటనను వీడియో తీసి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ, బాధితులను భయపెడుతున్నారు. ఈ దారుణమైన ఘటన పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమే కాక, భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజంతో సమాజంలో భయాందోళనలను సృష్టిస్తున్నాడనడానికి స్పష్టమైన ఆధారం. తెల్లారి లేస్తే రౌడీయిజం చెయ్యడం... ప్రెస్ మీట్లు పెట్టి శుద్ధపూస స్టేట్మెంట్స్ ఇవ్వటం ఇదే భూమన నైజం... పరమ పవిత్రమైన తిరుమల తిరుపతిలో రౌడీయిజం చేస్తూ



తిరుమల పవిత్రత దెబ్బతీసే కుట్ర నిత్యం చేస్తూనే ఉన్నాడని,మాస్క్ అడిగిన పాపానికి ఏకంగా అధినేత ఒక డాక్టర్ని పొట్టన పెట్టుకున్నాడు ఆ పార్టీలో ఒకడేమో దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తాడు... ఇంకొకడు గుండు కొట్టిస్తాడు. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ... అధికారంలో ఉన్నప్పుడు దళితుల మీద దమనకాండ కొనసాగించారన్నారు. అధికారం కోల్పోయిన అదే తీరు కొనసాగిస్తున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని,భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదన్నారు.కూటమి ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదు, న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.

# కాంగ్రెస్ చేస్తున్న మోసాలపై బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మీడియా సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న మోసాలపై బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి బీసీలకు 42 రిజర్వేషన్ లను కల్పించాలని, కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ డ్రామాలు చేస్తుందని అయినప్పటికీ ముస్లిం లను బీసీ లలో కలపకుండా రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభిస్తే బీజేపీ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న విషయం కేంద్ర మంత్రులు వివరించినప్పటికీ కాంగ్రెస్ రిజర్వేషన్ లను బీజేపీ ఆపుతుంది అని డిల్లీ లో దొంగ దీక్షలు చేపట్టిందని అన్నారు. ఇకనైనా బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు అన్యాయం కాకుండా ముస్లింలను బీసీ కోటా నుండి తప్పించాలని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ బీసీ లకు రిజర్వేషన్ కల్పించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తుందని అన్నారు.



# కదం తొక్కిన నిరుద్యోగ యువగళం - బారి ప్రదర్శన

### పాడేరు పట్టణమంతా మహా ధర్నాతో కిక్కిరించిన రోడ్లు

### గంటల వ్యవధి రోడ్లపై నిలిచిన వాహనాలు

### యువగళం జీపుజాత విజయవంతం

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

గిరిజన నిరుద్యోగ యువతి యువకులు ఆదివాసీ స్పెషల్ డిఎస్సి, గిరిజనులకు 100శాతం ఉద్యోగ ఉపాధి, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పన చేయాలని, గిరిజనులకు ముఖ్యమంత్రి ప్రకటించిన హామీలు అమలు చేయాలని, 5 వ షెడ్యూల్ పక్కగా అమలు చేయాలని, ఏజెన్సీ లో దామషా పద్ధతి కాకుండా 100శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ ప్రాంతా టీచర్ , గురుకుల పోస్టుల భర్తీకి మినహాయింపు ఇవ్వాలని, ఏకలవ్య విద్య సంస్థల్లో టీచింగ్,, నాన్ టీచింగ్ పోస్టు లు స్థానికులతోభర్తీచేయాలనే తదితర డిమాండ్లతో 8 మండలాల్లో 8 రోజుల పాటు యువతి యువకులకు చైతన్య పరుస్తూ ఈనెల 8న పాడేరు ఐ టి డి ఏ ముట్టడి మహా ధర్నాకు సిద్ధం కావాలని గిరిజన సంఘం, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జీపు జాత నిర్వహిస్తూ ముగింపు రోజు నాటికి పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతి యువకులు స్వచ్ఛందంగా తరలి వచ్చి పాడేరు పట్టణ రోడ్లంతా కుక్కిరించి పోయారు. పెద్ద ఎత్తున యువతి యువకులు కదం తొక్కి బారి ప్రదర్శన చేశారు. దీంతో రోడ్లన్నీ వాహనాలతో గంటల తరబడి స్తంభించి పోయింది. ఈ సందర్భంగా అప్పల నరస, కాంతారావు , రాధాక్రిష్ణ, హేమ వతి , బలదేవ్,పలువురు వక్తలు మాట్లాడుతూ ఏదైతే యువతి యువకుల డిమాండ్ లైతే ఉందొ ప్రభుత్వ వెంటనే స్పందించాలని, వాటిని అమలు చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఆదివాసీ దినోత్సవం నాటికి (9) నాటికి ప్రకటన చేసిన తన నిజాయితీ నిరూపించుకోవాలనీ కోరారు. హామీలన్నీ అమలు చేయక పోతే రాబోయే రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి 8 మండలాల నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతి యువకులు, ఆదివాసీలు పాల్గొన్నారు.





# ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్ బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్ట్8నీలగిరి వార్త**

కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు.మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటు-ంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటు-ంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటు-ంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీ-ఆర్ హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ముందు తాటిపర్తి లో ఏ ఎస్ ఎల్ కార్యక్రమం

## పటిష్ట భద్రతా ఏర్పాట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**వి.మాడుగుల,నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న పాడేరు లో జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా, విమాడుగుల మండలం, తాటిపర్తి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేపట్టడానికి అనకాపల్లి జిల్లా పోలీసులు పటిష్టమైన ప్రణాళికను రూపొందించారు. భద్రతా చర్యల భాగంగా ఏ ఎస్ ఎల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్ ప్రదేశం, కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక సదుపాయాలు, బారికేడింగ్, వైద్య సేవలు, రూట్ మ్యాప్ లభ్యత, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నియంత్రణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉపయోగించే అన్ని ప్రత్యేక భద్రతా ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. అనకాపల్లి జిల్లా పోలీసులు అన్ని స్థాయిల్లో సమన్వయంతో పని చేస్తూ, ఫైర్ సర్వీసులు, ఆరోగ్య సేవలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, పోలీస్ బందోబస్తు, డ్రోన్ మానిటరింగ్, వీఐపీ మువ్మెంట్స్ వంటి విభాగాల్లో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నారు. ఈ ఏ ఎస్ ఎల్ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెన్ అధికారి ఆర్.పి.ఎల్.శాంతి కుమార్, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఇ.ఇ, ఫైర్ ఆఫీసర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్.బి సీఐ బాల సూర్యారావు, కె.కోటపాడు సీఐ పైడిపునాయుడు, వి.మాడుగుల ఎస్సై నారాయణరావు పాల్గొన్నారు. తరువాత, తాటిపర్తి గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ హెలిప్యాడ్, రహదారి మార్గాలు, మరియు ఇతర ముఖ్య ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో హై స్కూల్ నందు రెండు రోజులు పాటు జరిగే స్టేట్ జూనియర్ బాయ్స్ %o% గర్ల్స్ మిక్స్ టార్గెట్ బాల్ ఛాంపియన్షిప్ -2025-2026 ను శుక్రవారం ప్రారంభించిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ కూటమి నాయకులు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ క్రీడా మహోత్సవాలను ప్రారంభించారు,అలాగే ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఆయన తెలియజేశారు అలాగే విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అందించే విధంగా ప్రతి క్రీడా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం క్రీడా ప్రోత్సాహమే అని ఆయన అన్నారు,ఈ సందర్భంగా స్పోర్ట్స్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ క్రీడాకారులకు కావలసినటువంటి సౌకర్యాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా గతంలో కంటే కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు పెద్దపీఠం వేశారని ఆయన తెలియజేశారు,

ఏం సి ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ తో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఆరోగ్యకరమైన వ్యాయామాలు విద్యార్థులకు క్రీడలతో అందించాలని ఆయన తెలియజేశారు చదువు విద్యార్థికి ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఆయన తెలియజేశారు క్రీడల విషయంలో తమ గ్రామం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా కూటమి ప్రభుత్వం సహాయపడుతుందని ఆయన తెలియజేశారు రాష్ట్రవ్యాప్త క్రీడలు తమ చాగల్లు గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన తెలియజేశారు,



ఈ క్రీడలకు 13 జిల్లాల నుంచి విచ్చేసిన విద్యార్థులకు వారికి వసతి, భోజనం సదుపాయాలు ఏర్పాటు చేసిన నఫీజ్ ఫైర్ వర్క్స్ అధినేత మహమ్మద్ నఫీజ్ కు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరటూర్ సతీష్, దొంగ రామకృష్ణ, తాళ్లూరి ప్రసాద్, తాళ్లూరి శ్రీను, బొల్లిన శివ నాగేంద్ర, బీజేపీ తాళ్లూరు ప్రసాద్, జనసేన మిరియాల సతీష్, పితాని విజయ్ కుమార్, సుధాకర్, జిల్లా పీడి అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు , సీనియర్ పిఈటి చిక్కాల సతీష్ కుమార్, పాలేటి శ్రీనివాస్, కోడి రామ్ కుమార్, పేరెంట్ కమిటీ గోపాలకృష్ణ, మాజీ భగవాన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్నం,ఆగస్ట్8నీలగిరి వార్త ప్రతినిధి**

సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్ట్ చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటుం-బాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# సేంద్రియ ఎరువులపై అనాసక్త

## రసాయన వాడకాలతో భూసారానికి ముప్పు

**వరంగల్,ఆగస్ట్8 నీలగిరి వార్త ప్రతినిధి**

సేంద్రీయ ఎరువుల వాడకం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా రైతుల్లో అవగాహన కల్పించకపోవడంతో కనీసం నిర్దేశించిన లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నారు. అధికారులు దృష్టి సారించకపోవడంతో కనీస లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుంతల నిర్మాణం చేపట్టుకుంటే రైతులకు వ్యయం భారం తగ్గడమే కాకుండా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చని అధికారులు అన్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడంతో పాటు రైతులకు ప్రయోజనం లేకుండా పోతుంది.పంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగ్గించాలని ప్రచారం చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉచితంగా రైతులకు ఉపాధి హామీ ద్వారా నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల పర్యవేక్షణతోపాటు నిర్లక్ష్యంతో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం రైతుల ఇళ్లలో నాడేప్ కంపోస్టు గుంతల కింద గుర్రపు నాడల గుంతల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించినా ఎక్కడా పూర్తి కాకపోవడంతో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. గుంతలను సద్వినియోగం చేసుకుంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా మారనుంది. సేంద్రీయ ఎరువు తయారీ చేయుటకు రైతుల భూమిలోని చెత్తను, ఇళ్ల పరిసరాల్లోని చెత్తను కంపోస్టు గుంతలో ఒకసారి మూడు వరసలో చెత్తను వేసి చేసుకునేలా సూచనలు చేస్తున్నారు. గుంత నింపిన తరువాత దానిపై గోనె సంచులు వేసి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీళ్లు చల్లుతూ ఉండాలి. ఇలా మూడు, నాలుగు నెలల్లో సేంద్రీయ ఎరువు తయారవుతుంది. ఇలా ఎరువు తయారీ చేసుకోవడంతో రసాయనిక ఎరువులను తగ్గించడమే కాకుండా భూసారాన్ని పెంచుకుని అధిక దిగుబడులు సాధించుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కంపోస్టు గుంతల నిర్మాణాలపై ఇప్పటికే అవగాహన కల్పించారు. అయినప్పటికీ రైతులు ముందుకు రావడంలేదు. మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా పనిచేసే కూటమి ప్రభుత్వం ప్రజా పాలనకు నాంది పలుకుతుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు గ్రీవెన్స్ డే నిర్వహించారు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికన నిర్వహిస్తామని తెలిపారు నియోజవర్గం ప్రజల నుండి 11 ఫిర్యాదులు వచ్చేయని పెన్షన్, బర్త్ సర్టిఫికెట్ మంచినీటి సౌకర్యం కోసం పైపులైన్ కొరకు రేషన్ కార్డు సదరన్ సర్టిఫికెట్ కొరకు వినతులు అందాయి అని తెలియ జేశారు వెంటనేవీటిని పరిష్కరించాలని. శాసనసభ్యులు అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు



# కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

**హైదరాబాద్,ఆగస్ట్8నీలగిరి వార్త ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు- లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.





# ఆవరిస్తున్న ద్రోణికి గుమ్ములో నింబస్

## భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

**హైదరాబాద్,ఆగస్ట్8నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్లు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.

మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.